RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 249 పేజీలు - 08 శుక్రవారం 01 ఆగస్టు 2025

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

### సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే

# తుది నిర్ణయం

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

### ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై31:** తెలంగాణలో పది మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ మిగతాది 2లో...



- 15 నెలల పాటు విచారించిన కమిషన్
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులు విచారణ
- 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక

# సమర్పణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను మిగతాది 2లో...



## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

- కేంద్రంపై రాహుల్ విమర్శలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై31:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని మిగతా2లో...

### 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం

## సిద్ధమవుతాం: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** పార్టీ ఫిరాయించిన 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. "తన పాంచ్ న్యాయ్‌లో పార్టీ మారిన ఎమ్మెల్యేను అనర్హులుగా పరిగణిస్తామని చెప్పిన రాహుల్ గాంధీ.. సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి స్పీకర్ పదవిని ఉపయోగించరని నేను ఆశిస్తున్నా. ఈ మూడు నెలల సమయంలో రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో ఉప ఎన్నికల మిగతా2లో...

### ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్

## పదవీకాలం

### జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



2లో



### భారత్-రష్యా బంధంపై

## ట్రంప్ విమర్శలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై31:** భారత్-రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. భారత్ వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. భారత్-రష్యా మిగతా2లో...

### నలుగురు కొత్త జడ్జిల

# ప్రమాణం

### ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:**

తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీ ణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దా ల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహి యుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయ మూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమిం చాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోద ముద్ర వేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

### సిగాచి ప్రమాదంపై

## హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



2లో



2లో

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

### ఎమ్మెల్యేల అనర్హ పిటిషన్‌పై తీర్పు

- స్వాగతించిన తెలంగాణ బిజెపి

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది.చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంలో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయిం పులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.కాగా, బిఆర్ ఎస్ నుంచి గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరిలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. మొదట, బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు పాడి కౌశిక్ రెడ్డి, కెవి వివేకానంద తమ పార్టీ తరపున ఎన్నికై.. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు గత ఏడాది నవంబర్ 22న తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు సూచించింది.

# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# భారత్-రష్యా బంధంపై ట్రంప్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్య సన్నిహిత సంబంధాలు, అధిక వాణిజ్యం ఒప్పందాలపై తీవ్రంగా విమర్శించారు. భారత్-రష్యా లావాదేవీల గురించి తాను పట్టించుకోనని..రష్యాతో భారత్ ఏం చేస్తుందో తనకు అనవసరమని అన్నారు. అమెరికా చాలా ఎక్కువ సుంకాల కారణంగా భారత్ తో తక్కువ వ్యాపారం చేసిందని.. భారత్ సుంకాలు ప్రపంచంలో అత్యధికంగా ఉన్నాయని ట్రంప్ అన్నారు.తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా పోస్ట్ చేస్తూ.. "భారత్ రష్యాతో ఏమి చేస్తుందో నాకు ముఖ్యం కాదు. రెండు దేశాలు కలిసి తమ ఆర్థిక వ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయి. రష్యా-USA కలిసి ఎటువంటి వ్యాపారం చేయవు. దానిని అలాగే ఉంచుదాం" అని ట్రంప్ పేర్కొన్నారు.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల కోసం సిద్ధమవుతాం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

కోసం మేము మా పని మొదలుపెడతాం" అని కెటిఆర్ పేర్కొన్నారు.కాగా, పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై గురువారం(జూలై 31న) సుప్రీం కోర్టు తీర్పు వెలువరిస్తూ.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఆదేశించింది. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత.. ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇచ్చారని చెప్పింది. ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లను.. పెండింగ్‌లో ఉంచడం సరికాదని పేర్కొంది. విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే.. స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని సూచించింది. పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసిన ఈసి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 31:** 2025 ఉప రాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. జగదీప్ ధన్కడ్ రాజీనామా కారణంగా ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసినట్లు ఎన్నికల సంఘం గురువారం తెలిపింది. భారత ఉపరాష్ట్రపతిని రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు, లోక్ సభకు ఎన్నికైన సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నికుంటుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్టోరల్ కాలేజీ జాబితాను ఖరారు చేసినట్లు పోల్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా అందుబాటులో ఉంటుంది. త్వరలో ఈ జాబితా ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం తెలిపింది. తన పదవీకాలం ఇంకా రెండు ఏళ్లు ఉన్నా.. కొంత ముందుగానే జూలై 21న జగదీప్ ధన్కడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

- ప్రభుత్వానికి నోటీసులు జారీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు.ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై31:** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయా నికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



# మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

- సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు

**తొలి అక్షరం/విజయవాడ,జులై 31:** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

# ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

**తొలి అక్షరం/చెన్నై: జులై 31:** తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే మాజీ కోఆర్డినేటర్ ఓ పన్నీరుసెల్వం.. ఎన్డీఏ కూటమితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్నారు. ఎన్డీఏ నుంచి వీడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ మార్పు చోటుచేసుకోవడానికి పూర్వం.. ఇవాళ ఉదయం తమిళనాడు సీఎం స్టాలిన్‌తో పన్నీరుసెల్వం భేటీ అయ్యారు. చెన్నైలోని థియోసోఫికల్ సొసైటీలో స్టాలిన్ మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయన్ను పన్నీరుసెల్వం కలిశారు.

# రష్యాలో మరోసారి భారీ భూకంపం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 31:** రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. నిన్న కమ్‌చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అదే ప్రాంతానికి 200 మైళ్ల దూరంలో తాజాగా ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. వరుస భూకంపాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అయితే, తాజా భూకంపం కారణంగా ఎలాంటి సనామీ హెచ్చరికలూ జారీ కాలేదు.

# ఎమ్మెల్యేల అనర్హ పిటిషన్‌పై తీర్పు

- స్వాగతించిన తెలంగాణ బిజెపి



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 31:** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

# నెల్లికుదురు మండలంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఉద్యమం ఉధృతం

● బీసీలంతా ఏకం కావాలి రాజ్యాధికారాన్ని చేపట్టాలి: వరిపల్లి అనిల్ కుమార్



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31: జేబీ కన్వెన్షన్ హాల్‌లో బీసీ ఉద్యమ రథసారధి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ గౌడ్ అధ్యక్షతన బీసీ రాజ్యాధికార సాధన బహిరంగ సభ గురువారం ఘనంగా విజయవంతం జరిగింది. ఈ సదస్సులో నెల్లికుదురు మండలానికి చెందిన బీసీ యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి మండలంలో బీసీ ఉద్యమం వేగంగా విస్తరిస్తోంది. నెల్లికుదురు మండలంలో ఇప్పటికే బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీ ఏర్పాటు చేశాము. త్వరలో ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను నిర్మించి బీసీ హక్కుల కోసం ఉద్యమాన్ని ఊపందిస్తాం అని తెలిపారు. నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో , బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ హరిశంకర్ అధ్యక్షనతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు తుది ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో నెల్లికుదురు మండలం నుండి శరత్ కుమార్, గున్నల వినయ్ గౌడ్, చిట్యాల బాలరాజ్, కనుగుల సురేష్, ఎర్రోళ్ల ప్రకాష్, నాలాపురాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడిని వ్యతిరేకిద్దాం




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపు రాజ్యాంగ వ్యతిరేకం అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యం, జిల్లా కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాల పై టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఆర్టీసీ బస్సు స్టాండ్ నుండి ఫారెస్ట్ ఆఫీస్, అండర్ బ్రిడ్జి, నెహ్రూ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. రవి, సూర్యం లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు. భారత రాజ్యాంగం వ్యతిరేకం అని అన్నారు.. ఎనిమిది గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేసారు. ఈ ఇతరులలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న రాష్ట్ర నాయకులు బానోతు రామ్ లాల్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బిక్కు, హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య, రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లకొండ లక్ష్మయ్య తో పాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమాగాని సత్యం పాల్గొన్నారు.


# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ల బిల్లు నుండి ముస్లింలను తొలగించకుండా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం సాధ్యం కాదని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య అన్నారు . గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు పేరుతో పథకం ప్రకారం బీసీలను మోసం చేయడానికి .అమలు చేయడం సాధ్యం కాకుండా పార్లమెంటులో బిల్లు ఆమోదించకుండా ఉండడానికి ముస్లింలను బీసీ రిజర్వేషన్లతో ఏర్పాటు చేయడం దుర్మార్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం ఆమోదించడం లేదని ముస్లింలకు వ్యతిరేకమని బురదజల్లే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 23% రిజర్వేషన్లు ఉన్న బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పిస్తారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీ బీసీలను ముస్లింలను తమ వైపు తిప్పుకోవడానికి రిజర్వేషన్ల రాజకీయం చేస్తున్నారని ఈ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో బిల్లు పెట్టడానికి కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ముఖ్యమంత్రులు మంత్రులు ఢిల్లీలో నెల రోజులు నిరాహార దీక్ష చేసిన పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు నుంచి ముస్లింలను తొలగిస్తే పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడానికి సాధ్యమవుతుందని చెప్పారు. పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్, నరుకుడు బిందెల శ్రీను, టంగుటూరి వెంకన్న,పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు 50కిలోల బియ్యం అందచేత

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఒకటవ వార్డులో అనారోగ్యంతో మరణించిన సాగలక్ష్మి మరియు ధోనకొండ నర్సు బాయ్ కుటుంబాలను పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున పరామర్శించి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యము ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ఆలేరు ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, దోనకొండ కృష్ణ, ద్వారపు శంకర్, ఎండి బాబా,కాసుగంటి భాస్కర్, యాదగిరి, చింటూ,మధు, శివ, సాయి, వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు.



# అమ్మ పేరుతో మొక్కల పంపిణీ

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మొక్క ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత... దైద వెంకన్న....



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 31: మహబూబాబాద్ జిల్లా కేంద్రం సిగ్నల్ కాలానిలో బాలు ఇంటికి వచ్చిన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ను కలసి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు నేను అమ్మ పేరుతో ఇప్పటివరకు ఎనిమిది వేలకు పైగా మొక్కలు నాటనని వారికి వివరించారు. అనంతరం వారికి అమ్మ పేరుతో ఒక మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం నా జీవితం అంకితం చేసి భావితరాల కోసం ఆరోగ్యకర మైన, ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో 1992 నుంచి సేవా రంగంలో అంటూ 17 సంవత్సరాలుగా మొక్కలు నటుతూ. వాటిని సంరక్షిస్తూ వస్తున్నాను. గాలి. నీరు. మానవాళికి మూలాధారం అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో కూడా అమ్మ పేరుతో మొక్కలు నాటుతున్నానని తెలిపారు. వీరి వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

# మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

● ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మాజీ మండలాధ్యక్షులు సుర్వి బాలరాజ్ గౌడ్



తొలి అక్షరం/రామన్నపేట జులై 31: తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కకు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మాజీ అధ్యక్షులు సుర్వి బాలరాజ్ గౌడ్ చెరుకు సత్యనారాయణ గౌడ్, కృతజ్ఞతలు తెలిపినారు అందరికీ ఒకే జీతం గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని హామీ ఇచ్చారు సర్క్యులర్ 47 79 రద్దు చేసి తొలగించిన వారిని తీసుకోవడం బదిలీలకు అనుమతి వంటి చర్యలు ఆదేశించినందుకు జీతాల పెంపు ఫిక్స్ టైం స్కేల్ పై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని తెలిపినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపినారు ఫీల్డ్ అసిస్టెంట్ల యొక్క సమస్యను మానవతా దృక్పథంతో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మంచి నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి విచ్చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఎంపికైన అత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకానికి ఎంపికై నిర్మాణం పూర్తి చేసుకొని నేడు(తేది 01.08.2025 శుక్రవారం రోజున) ఉదయం 11:30 గం.లకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు అభివృద్ధి ప్రధాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య కరకమలములచే తిమ్మాపురం వాస్తవ్యులు ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు వేముల అరుణ భర్త ఉపేందర్ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం గ్రామ ప్రజల త్రాగు నీటి అవసరాల కోసం నీటి శుద్ధి యంత్రాన్ని(వాటర్ ఫిల్టర్) ప్రారంభించనున్నారు. కావునా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ తాజామాజీ ప్రజా ప్రతినిధులు మండల పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్లు పాల సంఘం చైర్మన్లు డైరెక్టర్లు దేవాలయ చైర్మన్లు డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బూత్ ఎన్రోలర్లు, అనుబంధ సంఘాలు బీసీ ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సెల్ కార్మిక సంఘాల మరియు మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు అభిమానులు అందరూ సమయానికి హాజరు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి కోరుతున్నారు.

# నిర్బంధంతో ఉద్యమాల్ని ఆపలేరు.

● ప్రజాస్వామ్యంలో నిర్బంధం హేతుబద్ధం కాదు.

● గిరిజన యువనేత ఆకాష్ నాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31: రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ సామాజిక వర్గానికి న్యాయం జరగాలని, వారికి మంత్రి పదవిని కల్పించాలని డిమాండ్ చేస్తూ... గిరిజన సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణనలో లంబాడీల జనాభా వివరాలను బహిర్గతం చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి ముందస్తు చర్యగా, గిరిజన యువ నేత ఆకాష్ నాయకుడిని జిల్లేడు చౌదరి గూడెం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మీడియాతో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో నిరసనలు, ఉద్యమాలు హక్కుగా ఉంటే... ముందస్తు అరెస్టులు ఎలా న్యాయసమ్మతమవుతాయి? ఇది ప్రజాస్వామ్యంపై నెరపుదెబ్బ. ప్రభుత్వానికి ప్రజల డిమాండ్ల పట్ల గౌరవం ఉండాలి. లంబాడీలకు రాజకీయంగా న్యాయం జరగాలి. సామాజిక న్యాయం మాటల్లో కాదు. కుర్చీల రూపంలో కనిపించాలంటూ హితవు పలికారు. అంతేకాకుండా, రాష్ట్రంలో వంచిత వర్గాలకు గళం ఇచ్చే గిరిజన ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. గాంధీభవన్ ముట్టడి శాంతియుతంగా జరుగుతుం దని, ప్రభుత్వ మద్దతు లేకున్నా గిరిజనుల హక్కుల సాధన కోసం ప్రజా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నూతన భవనం

- ప్రారంబించిన రీజినల్ మేనేజర్ (ఏజీఎం) GPS చైతన్య కుమార్




తొలి అక్షరం/దంతాలపల్లి జులై 31: దంతాలపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రస్తుతం సూర్యాపేట హైవే లో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ను వరంగల్ హైవే కు మార్చడం జరిగింది. వరంగల్ రీజినల్ మేనేజర్ (ఏజీఎం) GPS చైతన్య కుమార్ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ ఖాతాదారులకు, బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. డిపాజిటర్లు అధిక వడ్డీ రేటు ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, రుణ గ్రహీతలు బ్యాంకులో ఉన్న వివిధ సదుపాయాలను వినియోగించుకొని సక్రమంగా చెల్లించుకోవాల్సిందిగా సూచించారు.

# పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం



తొలి అక్షరం/రామన్నపేట జులై 31:రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల లింగస్వామి కుమారుని పుట్టినరోజు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది

# ప్రెస్ క్లబ్ మోటకొండూర్ నూతన కమిటీ ఎన్నిక




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై31: ప్రెస్ క్లబ్ మోటకొండూర్ మండల నూతన కమిటీని ఆ కమిటీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా లోడే చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మానెగల్ల విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా సురపంగా శ్రీనివాస్, కార్యదర్శిగా ఉమా శంకర్, కోశాధికారిగా వంగపల్లి మొగులయ్య, సహాయ కోశాధికారిగా మహమ్మద్ షానూర్ బాబా, సహాయ కార్యదర్శులుగా బోజ్జ రమేష్, పన్నీరు భరత్, నభీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వివాహ,వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 31: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరిటికల్ గ్రామానికి చెందిన మోటె అయిలయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సూర్య పత్రిక విలేకరీ బద్దం అమర్నాథ్ కుమారుడి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారి వెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెసు పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్ర గురువారం రోజు రంగారెడ్డి జిల్లా పరిగిలో ప్రారంభమైన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మరియు కాంగ్రెస్ రాష్ట్ర వ్యహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాద పూర్వకంగా కలిసి పాదయాత్రలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ పల్లె శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ప్రభుత్వం మరియు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లటమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని వెల్లడించారు.

## పదవి విరమణ అభినందన సభ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో జిల్లా బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పోలగోని యాదయ్య గౌడ్ పదవి విరమణ అభినందన సన్మాన సభలో పాల్గొని మాట్లాడుతున్న చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు. ఈ సందర్భంగా వారికి పదవీ విరమణ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సంక్షేమ పథకాలకు మూలం తెల్ల రేషన్ కార్డు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** ఎన్జీవోస్ కాలనీ 23 వ వార్డు చెందిన తక్కెళ్ళపల్లి శ్రీలత శ్రీనివాస్, సహస్ర, సాన్వి శ్రీ కుటుంబానికి గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పిల్లల చదువులకు సంక్షేమ పథకాలకు అన్నిటికీ రేషన్ కార్డ్ దే మూలం కావడం. ఈ కుటుంబం అన్నిటిని కోల్పోవలసి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పేద కుటుంబాన్ని గుర్తించి రేషన్ కార్డును మంజూరు చేయడం పట్ల కుటుంబ సభ్యులు చాలా ఆనందంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తక్కలపల్లి శ్రీలత శ్రీనివాస్ కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించిన వార్డు అధికారులు ఎస్ ప్రియాంక, బి యుగేందర్.

## వరంగల్ జిల్లా కేంద్రంలో బిజెపి రెండు రోజుల శిక్షణ శిబిరం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** భారతీయ జనతా పార్టీ 2 రోజుల మండల మరియు డివిజన్ అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం. ఈ ప్రశిక్షణ శిబిరం సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో ఏర్పాటు చేసిన శిబిరానికి గురువారం రోజు హాజరైన సూర్యాపేట జిల్లా, నియోజకవర్గ,మండలాల మరియు పట్టణ అధ్యక్షులు.



## అనాజీపురంలో పౌరహక్కుల దినోత్సవం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం అనాజీపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మోత్కూర్ తహసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్. వారు మాట్లాడుతూ ఎస్సి ఎస్టిపై ఎవరైనా కుల వివక్షత చూపినట్లు అయితే చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారు. అదేవిదంగా తప్పుడు కేసులు కూడా పెట్టొద్దని అన్నారు. ఎస్సి ఎస్టీలకు హక్కులుగా వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్య రంగంలో వెనుకడుగు వెయ్యొద్దని తెలియచేస్తూ మండలంలో ఇటీవల కాలంలో గ్రూప్ 2 ఉగ్యోగాలు పొందిన ఎస్సి ఎస్టీలను ఆహ్వానించి రానున్న పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో అభినందనలతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చెయ్యాలని తహశీల్దార్ ని కోరారు. తద్వారా వారిని మిగతా వారు ఆదర్శంగా తీసుకొని ప్రయోజకులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు , ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి , మండల వైద్య అధికారి హేమంత్, హస్టల్ వార్డెన్ రాజాలు బాయి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ దాసరి శ్రీనివాస్, ఏఎస్ఐ శ్రీను, పంచాయతీ సెక్రెటరీ, హెడ్ కానిస్టేబుల్ నర్సింహా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందుతున్న యాదయ్యని సన్మానించిన జిల్లా బిసి సంక్షేమ సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,భువనగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సాబన్ కార్ వెంకటేష్, బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి, ప్రధానకార్యదర్శి బోయిన ఝాన్సీ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ చింత రమేష్ సన్మానించిన ఉద్యోగులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 31:** సూపరిండెంట్ డిస్టిక్ హెడ్ కోటర్స్ హాస్పిటల్ మహబూబాబాద్ నందు గురువారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చింత రమేష్ ని సత్కరించిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ రాష్ట్ర జేఏసీ కోర్ కమిటీ మెంబర్ బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువతో, పూలబోకెలతో సన్మానించడం జరిగింది. ఎన్నికైన డాక్టర్ చింత రమేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఏ సమస్య వచ్చిన నా తరపున నుండి సరియైన న్యాయం చేస్తానని అన్నారు. ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ స్వాతి కుమార్, తొ్ర్రూర్ అడ్మిషన్ ఆఫీసర్ రఘునాథ్, సీనియర్ అసిస్టెంట్ కిషోర్, ఈవీట, జూనియర్ అసిస్టెంట్ ఖలీమ్, రవీందర్, శ్రీధర్ గౌడ్, ఉష, వివిధ ఆస్పత్రుల నుండి వచ్చిన ఉద్యోగులు పి రవీందర్, ఎండి సలీం, గౌస్ అలీ, నాగేశ్వరరావు, ఎస్ డి బాబా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, చైతన్యం కాంగ్రెస్ ద్విముఖ వ్యూహం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మీనాక్షి నటరాజన్ తో కలిసి ఎమ్మెల్యే శంకర్ పాదయాత్ర
- జైబాపూ, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమం



**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 31:** ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జైబాపూ, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమ అమలుతో పాటు స్థానిక ఎన్నికలకు కేడర్ ను సమాయత్తం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం కార్యక్రమాన్ని చేపట్టింది. అభివృద్ధి, చైతన్యం కాంగ్రెస్ ద్విముఖ వ్యూహం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఏఐసిసి నాయకురాలు మీనాక్షి నటరాజన్ పాదయాత్ర అట్టహాసంగా కొనసాగింది. జిల్లాలోని పరిగి నియోజకవర్గ రంగాపూర్ నుండి పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆమెతో కలిసి నడిచారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఇతర పాఠశాలలో పెద్ద ఎత్తున హాజరయ్యారు. జైబాపూ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శ్రమదానాలు చేయాలని, అక్కడే పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని ఏఐసీసీ నిర్దేశించిందనీ ఈ నేపథ్యంలోనే ప్రతిరోజూ ఉదయాన్నే శ్రమదానం చేయడం, ఆ తర్వాత స్థానిక పార్టీ నాయకులతో సమావేశం కావడం, అనంతరం నడక ప్రారంభించి రోజుకు 10 కిలోమీటర్లు తిరిగేలా షెడ్యూల్ రూపొందించారనీ పేర్కొన్నారు. ఈ 10 కిలోమీటర్ల పరిధిలో వచ్చే గ్రామాల్లోని ప్రజలతో మీనాక్షి మాట్లాడనున్నారు. తద్వారా ప్రభుత్వ కార్యక్రమాల అమలు స్థితిగతులు ఆమె దృష్టికి వస్తాయని, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరిస్తారని వీర్లపల్లి శంకర్ తెలిపారు.



## ప్రజా పాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీ దగ్గర లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు మాట్లాడుతూ,బడుగు బలహీన ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు ఉచితంగా ఇండ్లకు కరెంటు సౌకర్యం, మహిళాలకు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు ఇవ్వడం ప్రజాపాలనలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండ్యాల నాగరాజు, కోశాధికారి దూడల అనిల్, మాజీ వైస్ ఎంపీపీ రవి గౌడ్, మాజి గ్రామశాఖ అధ్యక్షులు కంతి మధు,మాజీ ఉపసర్పంచ్ పుట్టల కిష్టయ్య, సీనియర్ నాయకులు రచ్చ ఆంజనేయులు, జేరిపోతుల మల్లేష్,ఎండి రసూల్, దూడల శ్రీను,నిరటి అయోధ్య, ఎల రాజు, ఆంజనేయులు, విష్ణు, మహేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డి కాల్వను పరిశీలించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:** ధర్మారెడ్డి కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు నాడు ఎడారిగా ఉన్న దుక్కులను సస్యశ్యామలంగాపచ్చని పైర్లు గా మార్చే దిశగా అడుగులు..యేండ్లు నుండి ఎదురు చూస్తున్న రైతన్నల కళ... సహకారమై నేరవేరుతున్న సందర్భం అన్నారు స్వయంగా ఆయకట్టు చూట్టు తిరుగుతూ కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.. శరవేగంగా ఉన్న మిగతా పనులను పూర్తి చేయాలని ఆదేశం.. నకిరేకల్ ఎమ్మెల్యే గురువారం నాడు రామన్నపేట మండలంలోని వెల్లంకి, సిరిపురం గ్రామాల్లో ప్రవహించే ధర్మరెడ్డి కాలువ నిర్మాణం పనులను అధికారులు, రైతులతో కలిసి పర్యవేక్షించి అతి తొందరలో కాలువ నిర్మాణం పనులను పూర్తి చేసి రైతన్నలకు నీరు అందిస్తమని.. హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ వివిధ శాఖల అధికారులు సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డిఎండిరెహాన్ మాజీ సర్పంచ్ గుత్తా నర్సిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ఎండి ఇమామ్ సాబ్ నారపాక అశోక్ బొడ్డు సురేందర్రావుతదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- 27వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలతో పనులు
- తిరుమల కాలనీ సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31:** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 27 వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలు తో తిరుమల కాలనీ సి సి రోడ్డు, అండర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర కాలనీ పర్యటనలో మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయశ్రీ మురళీ మోహన్(అప్పి), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కాలనీ వాసులు జగదీశ్వర్, విశ్వనాథ్,కొత్త రమేష్,,పోలేపల్లి అంజయ్య గౌడ్, జగన్ గౌడ్ శుక్లవర్ధన్ రెడ్డి,నవీన్ సమీర్,అంజద్ గోరి,వెంకట్ రెడ్డి, రాము, నేతలు అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,అందే మోహన్ ముదిరాజ్,,కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్,మంగ అశోక్, మంగ మధు, బాలలింగం కుమార్, కొప్పునూరి ప్రవణ్, గోపాల్, బచ్చలి నరేష్, మహమ్మద్, గంగమోని సత్తయ్య , మొక్షిత్, వినెట్ జమీల్, మాధువలు యాదవ్, దిలీప్, నల్లమోని శ్రీదర్, బాల గంగాధర్ తిలక్, సాయి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్ధం సింగ్ 85వ వర్ధంతి

● "నా మాతృభూమి జోలికొస్తే.. డయర్‌లాంటి వారిని హతమార్చేందుకు వందలాది ఉద్ధం సింగ్‌లు సిద్ధంగా ఉంటారు....డా. కందుల నాగరాజు..



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** షహీద్ ఉద్ధం సింగ్ 85వ వర్ధంతి.నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో,మానుకోట బస్టాండ్ ఎదురుగా, కేసముద్రం వెళ్ళే రోడ్డులో ఘనంగా నిర్వహించారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ 1919, ఏప్రిల్ 13, జలియన్ వాలా బాగ్ లో జరిగిన హత్యాకాండ,19 ఏళ్ల ఉద్ధం సింగ్ మనసులో మిగిలిపోయిన అగ్ని సంఘటన తర్వాతే ఆయన దేశానికి సేవ చేయాలని సంకల్పించారు.21 ఏళ్ల నిరీక్షణ అనంతరం, 1940 జూలై 31న లండన్‌లో జలియన్ వాలా బాగ్‌మారణకాండ కు సంబంధించిన జనరల్ డయ్యర్ ను ప్రోత్సహించిన పంజాబ్ గవర్నర్ మైఖేల్ ఓ'డ్వయ్యర్‌ను హత్య చేసి, భారత ప్రజలకు న్యాయం చేశారు.ఉరిశిక్ష ముందు "నా మాతృభూమి కోసంచనిపోవడం కన్నా గొప్ప గౌరవం లేదు."అని పేర్కొన్నారు.జలియన్ వాలా బాగ్ ఘటన స్వతంత్ర భారత చరిత్రలో ఓ మలుపు.ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి కార్యదర్శి కుదురుపాక వివేక్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, శ్రీరంగం శోభన్ బాబు,మాజీ సైనికుడు తండ సత్యనారాయణ,విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో అడ్మిషన్లకు దరఖాస్తులకు ఆహ్వానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 31:** మహబూబాబాద్ జిల్లా లోని నిరుపేద గిరిజన విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులకు తెలియజేయునది ఏమనగా 2025-26 విద్య సంవత్సరమునకు గాను ప్రాజెక్ట్ అధికారి, ఏటూరునాగారం ద్వారా ఆరుగురు గిరిజన విద్యార్థులను (3 బాలురు / 3 బాలికలు) లక్కి డిప్ ద్వార ఎంపిక చేసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ లకు ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశమునకు (డే స్కాలర్) దరఖాస్తులు కోరబడుచున్నవి.కావున అర్హత కలిగి, ఆసక్తి గల పేద గిరిజన విద్యార్థిని / విద్యార్థుల తల్లిదండ్రులు తమ కుమార్తె /కుమారుని యొక్క దరకాస్తులు మరియు సంబందిత ధృవీకరణ పత్రములతో ఉప సంచాలకులు, గిరిజన అభివృధి అధికారి గారి కార్యాలయము (కొత్త కల్లెక్టరేట్ మహబూబాబాద్) నందు తేది: 01.08.2025 నుండి తేది: 08.08.2025. రోజు సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలెను, మరియు దరఖాస్తుతో పాటు సంబందిత దృవీకరణ పత్రములు సక్రమంగా సమర్పించుకున్న విద్యార్థులు తేది: 12.08.2025 రోజున ఉదయం 11.00 గంటలకు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం మహబూబాబాద్ నందు (లక్కీ డిప్) లాటరి పద్ధతి ద్వారా జిల్లా స్తాయి ఎంపిక చేయబడును కావున ఆసక్తి కలిగిన వారు ఇట్టి లక్కి డిప్ నకు సంబందిత విద్యార్థుల తల్లితండ్రులు హాజరు కాగలరు. నమున దరఖాస్తు ఫారము జిల్లా గిరిజన అభివృధి అధికారి, మహబూబాబాద్ గారి కార్యాలయము మరియు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి మహబూబాబాద్ కార్యాలయము మరియు కొత్తగూడ కార్యాలయము నందు లభించును.ఏ. విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం పట్టణ వాసులకు రూ. 200000/- మరియు గ్రామీణ ప్రాంతాలవారికి రూ. 150000/- లకు మించరాదు. 2025-26 ఆర్థిక సంవత్సర ధ్రువీకరణ పత్రములు సంబందిత తహసీల్దారు గారిచే మీసేవ ద్వారా జారి చేసినది అయి ఉండవలెను.బి. విద్యార్థులు 1-6-2018 నుండి 31-5-2019 లోపు జన్మించినవారై ఉండవలెను. ఇట్టి ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ బోర్డుచే గాని లేక తహసిల్దార్ గారిచే గాని జారి చేసినదై ఉండవలెను.సి. విద్యార్థుల నివాస ధ్రువికరణ పత్రములు సంబందిత తహసిల్దార్ గారిచే జారి చేసినదై ఉండవలెను.డి. పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు పాస్ పోర్టు సైజు ఫోటోలు (3) ఆదాయం, కులం, నివాసం మరియు జనన దృవీకరణ పత్రములు (ఒరిజినల్) జత చేయవలసి ఉంటుందని, ప్రాజెక్టు డైరెక్టర్ ఐటిడిఏ, ఎటూర్ నాగారం తెలిపారు.

# ఓసి క్లబ్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

● సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం ● దీక్షలను ప్రారంభించి దీక్షలో కూర్చున్న సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్... బి అజయ్ సారధి రెడ్డి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున సుమారు రెండు ఎకరాల, 50 కోట్లు రూపాయలు విలువచేసే ఓసి క్లబ్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో చలామణి అవుతున్న ప్రభుత్వ క్లబ్ తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ గురువారం ఓసి క్లబ్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ దీక్షలను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ప్రారంభించి దీక్షలో కూర్చుని, అనంతరం బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ క్లబ్ అని ఆధారాలతో నిరూపించి మున్సిపాలిటీ, ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తున్నామన్నారు. చలో కలెక్టరేట్ నిర్వహించి జిల్లా కలెక్టర్ కూడా ఈ సమస్యను తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకపోయామన్నారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కబ్జాకు గురికాకుండా తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. దాశరధి కళాక్షేత్రం , ఎడ్యుకేషనల్ హబ్, స్కిల్ డెవలప్ సెంటర్, ఇండోర్ స్టేడియం ఇలాంటి ప్రజలకుఉపయోగపడాలి. క్లబ్ ను ప్రభుత్వం, మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోకపోతే దశలవారీగా ఆందోళన నిర్వహిస్తున్నట్టు.ముఖ్యంగా ఆగస్టు 4న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి,వెలుగు శ్రావణ్, మేక వీరన్న, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి,తోట రాజకుమారి, మంద శంకర్, ఎర్రోజు పద్మ, భీమరాజు వెంకన్న, కూరాకుల పాల్, గార రవిచంద్రబోస్, మేక వెంకటేష్,ఎండి షంషీర్, ఎండి అలీమా, బిచ్చా నాయక్, వెతుకు కుమార్, వంగూరి నాగేంద్రబాబు, పేరం ప్రసాదు, తాజా మియా, రమా ,గుండోజు రమేష్ పాల్గొన్నారు

# గోల్డ్ మెడల్ సాధించిన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 31:** జాతీయ స్థాయి తైక్వాండో లో గోల్డ్ మెడల్స్ సాధించిన మహబూబాబాద్ తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు.ఈ నెల 25 నుంచి 27 వరకు విజయవాడ లోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో తెలంగాణా రాష్ట్ర జట్టు తరపున పాల్గొని అండర్14 విభాగంలో సదాఖత్అలం, తనిష్క్ తేజ్,కనిష్క్ తేజ్ లు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు,విద్యార్థులు సాధించిన మెడల్స్ పట్ల మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ జి. శ్రీనివాస రావు హర్షం వ్యక్తం చేశారు, పి ఈ టి నసీరుద్దీన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మహబూబాబాద్ జిల్లాకు, తెలంగాణా రాష్ట్రనికి గొప్ప పేరు తెచ్చే క్రీడాకారులు అవుతారని అన్నారు, స్కూల్ స్టాప్ క్రీడాకారులను పి ఈ టి నసీరుద్దీన్ కు అభినందనలు తెలిపారు.

# సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతికి జన్మదిన శుభాకాంక్షలు

- తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 31:** నేడు గచ్చిబౌలిలోని ప్రధాన కార్యాలయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓబులవారిపల్లి ఎంఈఓగా ఎస్ శివరామిరెడ్డి



**తొలి అక్షరం/ఓబులవారిపల్లి జులై 31 :-** ఓబులవారిపల్లి మండలం గురువారం ఎస్ శివరామిరెడ్డి బాధ్యతలు చేపట్టారు గతంలో రాజంపేటలో ఎంఈఓ గా విధులు చేపడుతున్న శివరామిరెడ్డి బదిలీపై ఓబులవారిపల్లికి బదిలీ అయ్యారని సహస్ర ఉపాధ్యాయులు తెలిపారు ఆయనకు అదనపు ఎంఈఓ రామయ్య ఎంఆర్పి శంకరయ్య పలువురు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి శాలువాతో పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అన్ని విధాల అందరికీ అందే విధంగా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలన్నారు అంతేకాకుండా నేటి సమాజంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండటంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావితరాలకు మంచి పౌరులుగా తీర్చిదిద్దా విధంగా చర్యలు తీసుకోవాలని విద్యను అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కోటి ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు

# హై స్కూల్ కాంపౌండ్ వాల్ పరిశీలించిన గ్రామపంచాయతీ ఈవో



**తొలి అక్షరం/పత్తికొండ జులై 31:-** పత్తికొండ గర్ల్స్ హై స్కూల్ వద్ద ప్రహరీ గోడ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందని ఈవో కి తెలపడంతో ప్రహరీ గోడను ఈవో పరిశీలించారు. గురువారం పత్తికొండ గర్ల్స్ హై స్కూల్ కాంపౌండ్ వాలు వద్ద ఉన్న సమస్యను ఈవో అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ పిల్లల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని గ్రహించారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# ఆగస్టు నెలలో టీటీడీ తిరుమలలో విశేష పర్వదినాలు

- ఆగస్టు 2న తరిగొండ వెంగమాంబ వర్ధంతి

**తొలి అక్షరం/ఉరవకొండ జులై 31:-** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆగస్టు నెలలో జరగనున్న విశేష పర్వదినాల వివరాలు తితిదిముఖ్య సమాచార అధికారి విడుదల చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 2న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి. నిర్వహిస్తారు.ఆగస్టు 4న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ. ఆగస్టు 5న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు ప్రారంభం ఆగస్టు 7న తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు సమాప్తి. ఆగస్టు 8న శ్రీ ఆళవందారుల వర్ష తిరు నక్షత్రం ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి గరుడసేవ ఆగస్టు 10న శ్రీ మలయప్ప స్వామి వారు విఖనసాచార్యుల సన్నిధికి వేంచేపు. ఆగస్టు 16న గోకులాష్టమి ఆస్థానం.ఆగస్టు 17న తిరుమల శ్రీవారి సన్నిధిన శిక్యోత్సవం.ఆగస్టు 25న బలరామ జయంతి, వరాహ జయంతి. నిర్వహిస్తున్నట్లు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేసిన ప్రకటన లో పేర్కొన్నారు.



# సబ్సిడీల భారం నుండి విముక్తి ఓఎంసీఎస్ ఆర్థిక స్థితికి చేయూత

- ఎల్పీజీ సబ్సిడీల నష్టాలకు ప్రభుత్వ పరిహారం
- ప్రభుత్వ నిర్ణయంపై ప్రశంసలు
- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పి.వి.రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై31:** కేంద్ర ప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీఎస్) రూ.30వేల కోట్ల నుంచి రూ. 35వేల కోట్ల నష్ట పరిహారాన్ని మంజూరు చేయాలని తీసుకున్న నిర్ణయం అత్యంత కీలకమైన, అవసరమైన చర్యగా పరిగణించబడుతోందనీ ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పి.వి.రావు ఈ నిర్ణయాన్ని స్వాగతించారు.ఎల్పీజీ సబ్సిడీల కారణంగా దీర్ఘకాలంగా భారీ నష్టాలను భరిస్తున్న ఈ కంపెనీలకు ఈ పరిహారం ఎంతో ఊరటనిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ లాభాల కోసం సబ్సిడీలు: అసలు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతోందా? గత కొంతకాలంగా, ప్రజారంజక రాజకీయ ప్రయోజనాల కోసం కొత్త ఎల్పీజీ కనెక్షన్లు అధిక సంఖ్యలో మంజూరు చేయబడుతున్నాయి.అయితే, ఇవి తగిన ఆర్థిక ప్రణాళికలు లేకుండా, కేవలం రాజకీయ లాభాల కోసమే అమలు అవుతున్నాయని పి.వి. రావు విశ్లేషించారు.దీని ప్రభావం ఆయిల్ కంపెనీల ఆర్థిక స్థిరత్వంపై తీవ్రంగా పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సబ్సిడీలు నిజంగా లబ్ధిదారులకు ఉపయోగపడుతున్నాయా లేదా అన్నది సమీక్షించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఒకవైపు ప్రజలకు ఊరట పేరుతో సబ్సిడీలు ప్రకటించి,మరోవైపు అదే ప్రజలపై ధరలు పెంచి భారం మోపడం ఒక సాధారణ విధానంగా మారిందని ఆయన అన్నారు.నష్ట పరిహారంతో కొత్త ఆశలు: పారదర్శకత,సమర్థత దిశగా ప్రభుత్వం తీసుకున్న తాజా నష్ట పరిహార నిర్ణయం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు కొంత ఊరటనిస్తుంది.తమ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌పై విధించిన అప్రతిష్టాకరమైన జరిమానాలను తగ్గించడం ద్వారా, కంపెనీలు మరింత సమర్థవంతంగా వ్యాపారం సాగించగలవని పి.వి. రావు పేర్కొన్నారు. అలాగే ఈ రంగంలో పారదర్శకత, ఆర్థిక బాధ్యత మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తన 42 సంవత్సరాల అనుభవం ఆధారంగా ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల సమాఖ్య అధ్యక్షుడిగా తాను అనేక భౌతిక అనుభవాలను వీక్షించిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ నిర్ణయం ద్వారా ఎల్పీజీ రంగం మరింత ఆరోగ్యంగా, భవిష్యత్‌దృష్టితో అభివృద్ధి చెందుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం దేశంలోని లక్షలాది ఎల్పీజీ వినియోగదారులకు,చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశించవచ్చు.సబ్సిడీల అమలులో పారదర్శకత పెరిగి, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరినప్పుడే ఈ రంగం మరింత బలోపేతం అవుతుంది అని పీవీ రావు పేర్కొన్నారు.



ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు

## మహావతార్ నరసింహ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలి



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు జులై 31:-** మహావతార్ నరసిం హ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలని ఇస్కాన్ బృందం తెలిపారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఇస్కాన్ కేంద్రం నుండి ఇస్కాన్ భక్తుడు నిర్మించిన మహావతార్ నరసిం హ సినిమాకు దాదాపు 400 మంది ఇస్కాన్ బృందం నగరసం కీర్తణగా తరలివెళ్ళారు. భజనలు, భక్తి గీతాలు ఆలపిస్తూ మైదుకూరు రోడ్డు లోని ఆరవేటి థియేటర్ కు వెళ్లి సినిమాను వీక్షించారు. పురాణ గాథ కలిగిన ఈ సినిమాను ప్రతి ఒక్కరూ కుటుంబంతో వీక్షించి, నేటి తరానికి మన గాథను తెలిపాలని వివరించారు. నైతికవిలువలు, భక్తిని భావితరాలకు అందించే ఉ ద్దేశంతోతీసినఈ సినిమా భావితరాలకు ప్రయోజనకరమన్నారు.

## వంశపార్య పర్యవ వస్తున్న ఆస్తులను ఇవ్వకుండా మోసం చేస్తున్నారు

**- బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన**

**తొలి అక్షరం/కడప జూలై 31:-** నగరంలోని పాతగడప మామిడి వీధిలో తమ పూర్వీకుల ఇంటి స్థలంలో తనకు తెలియకుండా నా అన్న, ఆయన కుమారులు ఇల్లు కట్టుకుని అనుభవిస్తూ ఉన్నారని, తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వకుండా మోసం చేశారని బాధితుడు మీసాల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ఆస్తులను తనకు దక్కకుండా అక్రమంగా మాయన్న, ఆయన కుమారులు దోచుకున్నారని చెప్పారు. పొలములో కూడా భాగం ఇవ్వకుండా ఆన్లైన్ చేర్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని వేడుకున్నారు.

## హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలి



**తొలి అక్షరం/పులివెందుల జులై 31:-** పులివెందుల లో జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ తన సిబ్బందితో వెళ్లి ఈ. కొత్తపల్లి .ఎర్రపల్లి పల్లి నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై రాబోవు జడ్పిటిసి ఎలక్షన్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. అలాగే నాటుసారా. బెల్టు షాపులు మరియు మట్కా జూదము వంటి అసంగిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని తెలియజేసినారు

## జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం

**తొలి అక్షరం/కడప జులై 31:-** ఒంటిమిట్టలో జాతీ య రహదారుల అభివృద్ధి పనులపై ఎన్ హెచ్ ఎ ఐ తిరుపతి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశంతోతో సమీక్ష సమావేశం నిర్వహి ంచిన రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపా యాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిజాతీయ రహదా రుల అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్ హెచ్ అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం



# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలి






**• ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లాలి... డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** గురువారం కలెక్టరేట్ డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కామీరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, లతో కలిసి డిపిఆర్ఓ సమీక్ష సమావేశం నిర్వహించారు, రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున వాటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు తీసుకువెళ్లే గురుత్వర బాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందని ఆయన అన్నారు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, రైతుబంధు, రైతు భరోసా,రుణమాఫీ, రైతు బీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,గృహ జ్యోతి,500 కే గ్యాస్ పంపిణీ,సన్నబియ్యం,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరా జల గిరి వికాసం,స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపులు నిర్వహణ,ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, తదితర 6 గ్యారంటీల పథకాలు ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని ఆయన అన్నారు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు,వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీధి నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని, ఆయన అన్నారు,జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాలలో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని ఆయన అన్నారు,ఈ సమావేశంలో కె.రాము, సాంస్కృతిక సారథి సభ్యులు బండ వెంకన్న,ఐలేష్ కుమార్, భరత్, దర్శనం యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, గౌరారపు యుగేందర్, బక్కీ యాది, కందుకూరి అనిల్, పరమేష్,పాష, కవిత,రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి, పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల ఆహార ఉత్పత్తి ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే

**• చిరు వ్యాపారులు ఎదగాడానికి సహాయపడుతున్న మెప్మా వారికి అబినందనలు.. • బీఆర్ఎస్ హయాంలో మహిళలను కరివేపాకులా చూశారు..**

**• కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా వారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పాలక సంస్థ వారి సహకారంతో గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో తొర్రూర్ బస్టాండ్ అవతరణంలో వీధి ఆహార విక్రయాదారుల వంట కళల ప్రదర్శన, అమ్మకాన్ని (స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంబించారు. అనంతరం ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల వీధి ఆహార పదార్థాలు, వంటకాలను పరిశీలించి రుచి చూశారు, మెప్మా వారు పట్టణ పేదరిక నిర్మూలన, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతూ,స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా, మెప్మా వీధి వ్యాపారులకు మరియు చిన్న వ్యాపారాలకు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడుతుండటం చాలా అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. ప్రతిపథకం ప్రపంచంకు చాటుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఎక్కువగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు,ఉచిత కరెంటు లాంటి ఎన్నో మహిళ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ మెప్మా అధికారి విజయ జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 13న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్ దారుల మహాగర్జన




**• ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలి**

**• పేస్ రికగ్నయిజేషన్‌లో ఐరిష్ సిస్టమ్ ద్వారా సమస్యలు వస్తున్నాయి పెన్షన్ భట్వాడ సులభతరం చేయాలి**

**• ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై31:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం మరియు ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, చేయూత పెన్షన్ దారుల చైతన్య మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పెన్షన్ దారులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చి 19 నెలల గడిచిందని తక్షణమే మానవీయ కోణంలో పెన్షన్లు పెంచి పెన్షన్ దారుల సమస్యలు తీర్చాలని అన్నారు. నూతనంగా ప్రవేశ పెట్టిన పేస్ రికగ్నైజెషన్ సిస్టమ్లో కొందరికి ఐరిష్ పని చేయడం లేదని వారికి పెన్షన్ భట్వాడ సులభంగా జరిగేలా చూడాలని అన్నారు. ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో ఎల్ బీ స్టేడియంలో మహా గర్జనను నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల నాయకులు మందుల లింగస్వామీ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్పీఎస్)మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి, వృద్దుల సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ, మధుసూదన్ రెడ్డి, గీతకార్మిక, వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య, పంజాల యశోద, సున్నం సోమయ్య, శ్రీనివాస చారి, ఎలిమినేటి చంద్రయ్య, ఎలిమినేటి యాదయ్య, రాగిరు లింగయ్య గౌడ్, తిప్పారపు మల్లేష్ మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్)మండల నాయకులు బండ జహంగీర్, కారింగుల యాదగిరి, మల్ల సత్తయ్య, వృద్దుల సంఘం నాయకులు మోత్కూరి రాజయ్య, రామకృష్ణ, కార్మిక, నేత కార్మిక , వితంతువుల హక్కుల పోరాట సమితి నాయకులు పంజాల సోమయ్య గౌడ్, తుపాకుల బాలమ్మ, సాయబోయిన లక్ష్మీ,రాజబోయిన భిక్షపతి, కుమ్మరిండ్ల సుగుణ, కమలమ్మ, నేరెళ్ల నర్సమ్మ, పల్లెర్ల అర్చన, ఎర్రోళ్ల నర్సమ్మ, బిచ్చగారి పద్మ, గంధమల్ల సాయమ్మ, గోనెలా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సు అందజేసిన పూర్వ విద్యార్థి

**• పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి కంట్రోల్ ఎస్ డేటా సెంటర్, ఎం.డి.**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 31:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యానగర్ పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ – మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్ వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంనందు విద్యభ్యాసం పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని మరియు తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య అని భావించి , ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి పిన్నపురెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకై వివేరా హెూటల్స్ మరియు రిసార్ట్స్ అధినేత మరియు రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, సద్ది వెంకట్ రెడ్డి ఒక లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా కంట్రోల్ ఎస్ మరొక డైరెక్టర్ ఆర్.ఎస్. ప్రసాద్ పరిసరాల పరిశుభ్రత – పరిరక్షణ గురించి మరియు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల అభివృద్ధికై తమ వంతు సహకారం తప్పకుండా అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యని అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదే విధంగా తమ సహకారం పాఠశాల అభివృద్ధికై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.మా పాఠశాల అభివృద్ధి కొరకై విద్యార్థుల సౌకర్యార్థం నూతన బస్సుని అందజేసిన పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన సద్ది వెంకటరెడ్డికి శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యాలయం హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం, ప్రిన్సిపాల్ పులుగం నరసింహారెడ్డి , ఆర్ ఎస్. ప్రసాదరావు డైరెక్టర్ – కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ , పాఠశాల కన్వీనర్ మరియు కోశాధికారి బొక్క మాధవ రెడ్డి , మరియు పాఠశాల కరస్పాండెంట్ మంచికంటి వెంకటేశం శ్రీవాణి విద్యా సమితి డైరెక్టర్లు కన్నయ్య , సోమిరెడ్డి , మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# 100 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**తొలి అక్షరం/రాయచోటి జులై 31:-** అన్నమయ్య జిల్లాలో ఆగస్టు ఒకటో తారీఖున 100% ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, పింఛను పంపిణీ చేసేవారు లబ్ధిదారులతో గౌరవంగా మెలగాలని, ఒకటో తారీకు ఉదయం 7 గంటల నుంచి పంపిణీ జరగాలని, పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారు లను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఒ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆగస్టు 1న జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జూలై 31వ తారీకు సాయంత్రం కల్లా నగదు మొత్తాన్ని బ్యాం కుల నుంచి విత్ డ్రా చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీకి అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నా పంపిణీ చేయాలని ఆదేశించారు

# షెడ్యూలు ప్రకారం క్షేత్రస్థాయిలో వైద్య కార్యక్రమాలు కొనసాగించాలి

**• విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి.. ఏఐ, డిజిటల్ తరగతులు నిర్వహించాలి • కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్...**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 31:** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి,వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు,ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు, ప్రభుత్వం పేదలకు, ప్రతి ఒక్కరికి వైద్యం అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు,అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు,హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు,పిల్లల యొక్క మేధస్సును వెలికి తీయడం కోసం ఎఇ, డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు,ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందు లు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు,కలెక్టర్ వెంట స్థానిక వైద్య అధికారి డాక్టర్ సాగర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**- అధ్యక్షులు లయన్ పి. శ్యామ్**



**తొలి అక్షరం/రాయచోటి జులై 31:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పసుపులేటి రాజా మొదటి వర్ధంతి సందర్భంగా అతని తల్లి పసుపులేటి నాగమ్మ ఆర్థిక సహాయంతో రామాపురం మండలంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు.అనంతరం దాత పసుపులేటి నాగమ్మ మాట్లాడుతూ నా కుమారుడు పసుపులేటి రాజా మొదటి వర్ధంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి వాణి,కుమారులు పసుపులేటి శ్రీ వర్ధన్,సుశాంత్ మరియు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# కక్కిరేణి గ్రామ సమస్యలపై క్షేత్రస్థాయిలో ఎంపీడీవో వెంటనే గ్రామాన్ని పరిశీలించాలి..

**• అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి... • సీసీ రోడ్డుపై నిలిచిన నీళ్లను పరిశీలిస్తున్న సిపిఎం బృందం.**






**తొలి అక్షరం/రామన్నపేట జులై 31:** రామన్నపేట నుండి కక్కిరేణి వరకు గుంతల మయంగా ఉన్న రోడ్డును ఆర్ఎంపీ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఎం ప్రజా సమస్యల పరిశీలలో భాగంగా ఈరోజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య గ్రామంలో ఉన్న పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అర్హులుగా ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనీ , అర్హులుగా ఉన్న రేకులతో చిన్న గదిలో ఉంటున్న ఇల్లును పరిశీలించడం జరిగిందనీ మొదటి ప్రాధాన్యతలో వికలాంగులకు అవకాశం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేకున్నా ఇల్లు మంజూరు కాకపోవడంతో నిరాశలో ఉన్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇల్లు లేని వారిని గుర్తించి వేంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ఎనిమిదో వార్డులో సీసీ రోడ్డు వేసిన దానిపై నీళ్లు నిలుస్తున్నా రోడ్డును పరిశీలించడం జరిగిందనీఈ రొడ్డు పై రెండోసారి సిసి రోడ్డు వేసిన అధికారుల పరిశీల లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మళ్లీ వర్షం నీరు యధావిధిగా నిలుస్తూ వార్డు ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని సీసీ రోడ్డుపై నీళ్లు నిలవడంతో మురికిగుంటలాగా మారి దోమలకు నిలయంగా మారి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని వెంటనే స్థానిక ఎంపీడీవో క్షేత్రస్థాయిలో సిసి రోడ్డును పరిశీలన చేసి సిసి రోడ్డుపై ఉన్న నీళు తొలగించే విధంగా కృషి చేయాలని వారు కోరారు.రామన్నపేట నుండి కక్కిరేణి వరకు రోడ్డు గుంతలమయంతో అనేక ఇబ్బందులు పడుతున్న ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని , గతంలో అక్కడక్కడ ప్యాచ్ వర్కు చేసి వదిలేశారని వెంటనే అధికారులు స్పందించి గుంతలు ఉన్నచోట మరమతులు చేపట్టాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆర్ అండ్ బి మరియు ఎంపీడీవో ఆఫీస్ ముందు ఆందోళన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వేముల సైదులు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివకుమార్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య , ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ , బాలకృష్ణ , పూలమ్మ , మంగమ్మ , రమాదేవి , రాములు , నరసింహ , శివ , తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు టీడీపీ సిద్ధంగా ఉంది: బిటెక్ రవి

**తొలి అక్షరం/పులివెందుల జులై 31:-** పులివెందుల మండలంలోని జరగనున్న జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ పోటీ చేయడానికి అధిష్టానం ఆదేశిస్తే సిద్ధంగా ఉంటామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు గురువారం ఉదయం కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సబితమ్మ మరియు పొలిటికల్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల జరగబోవు జడ్పిటిసి ఎన్నికలకు పార్టీ ఆదేశిస్తే తన కుటుంబం నుంచి తన భార్య గాని తన సోదరుడు గానీ ఎన్నికలలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నామని బీటెక్ రవి పేర్కొన్నారు అధిష్టానం ఏది ఆదేశిస్తే వాటిని తూచా తప్పకుండా పాటించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటావని బీటెక్ రవి పేర్కొన్నారు ఈ విషయాలను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు ఇన్చార్జితో సంబంధిత నాయకులతో చర్చించి తదుపరి నిర్ణయం ప్రకటిస్తామన్నారు



# చెత్త పన్ను అక్రమాలపై విచారణ

**• చెత్త పన్ను తిన్నవారిపై కఠిన చర్యలు తప్పవు**

**• టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి**

**తొలి అక్షరం/కడప జులై 31:-** చెత్త పన్ను పేరుతో లూటీ చేసింది వైసీపీ పెద్దలేకడప నగరపాలక సంస్థలో చెత్త పన్ను వసూలులో జరిగిన అక్రమాల నిగ్గు తేలుస్తామని, ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని, కఠిన చర్యలు తప్పవని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెత్త పన్ను వసూలు లో జరిగిన అక్రమాలపై జాయింట్ కలెక్టర్ తో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడడం జరిగిందన్నారు. అక్రమార్కుల నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేక కూడా రాశారన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ స్పందించడం జరిగిందని, జేసీ ఆధ్వర్యంలో విచారణ కమిటీని నియమించి నిజాలు నీకు తెలుస్తామని చెప్పడం జరిగిందన్నారు. చెత్త పన్ను లో అక్రమాలకు పాల్పడిన వారందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈ విచారణలో అధికారుల తో పాటు గత ప్రభుత్వ పెద్ద పాత్ర కూడా తేలుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను పేరుతో ప్రజలను లూటీ చేస్తే చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్ను రద్దుచేసి ప్రజలకు మేలు చేశారన్నారు. అవినీతికి, కక్కుర్తికి అలవాటు పడిన గత ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అధికారులకు సహకరించి చెత్త పన్ను మేసారన్నారు. 2022లో 65 శాతం ఉన్న చెత్త పన్ను వసూలు, 2020 మూడు నాటికి 30 శాతానికి పడిపోయిందన్నారు. దీనికి గత వైసిపి పెద్దలే బాధ్యులు కాదా! అని ప్రశ్నించారు. అధికారులను అవినీతికి వాడుకొని వారిని బలి చేయడం వైసిపి నాయకులకు మామూలేనన్నారు. క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఐఏఎస్ అధికారుల వరకు అవినీతికి వాడుకొని వారిని బలి పశువులను చేశారన్నారు. ఏది ఏమైనా చెత్త పన్ను మేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి ,సూర్యనారాయణ రామా ,జిలాని, మన్సూర్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# నేరాల కట్టడికి నిఘా వ్యవస్థ పటిష్టత కీలకం

- రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- ఉప్పల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- బోనాల బందోబస్త్‌పై ప్రత్యేక ఆదేశాలు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై31:** నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా నేరాలను అరికట్టవచ్చని,ఇది ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తుందని రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు.గురువారం ఉప్పల్ పోలీస్ స్టేషన్‌ను రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ కార్యకలాపాలను ముఖ్యంగా సీసీ కెమెరాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన సీపీ, వాటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రస్తుతం ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న బోనాల ఉత్సవాలపై సీపీ ప్రత్యేక దృష్టి సారించారు. బోనాల సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున, భారీ బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా చూడాలని ఆయన సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై నిఘా ఉంచాలని, అవసరమైతే తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీ స్పష్టం చేశారు.ఈ సందర్శనలో సీపీ వెంట స్థానిక పోలీసు ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ పోలీసులు బోనాల బందోబస్తును మరింత పటిష్టం చేయడానికి చర్యలు చేపట్టారు.పండుగ వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలు సురక్షితంగా వేడుకలను జరుపుకోవాలని పోలీస్ అధికారులు కోరారు.

# కోర్కెలు తీర్చే పుణ్యధామంగా తొర్రూర్ శివాలయం

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- ఘనంగా తొర్రూర్ శివాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం
- ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసిన భక్తి
- భక్తిపారవశ్యంతో సాగిన వేడుక
- నిస్వార్థ సేవకు దాత పత్తి సమ్మయ్యకు ఘన సన్మానం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం), జూలై31:** తొర్రూర్ శివాలయం భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రం కావాలనీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.తొర్రూర్ పట్టణ కేంద్రం ఆధ్యాత్మికతతో పులకించిపోయింది.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న శివాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, శివయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించారు.

**కనుల పండువగా సాగిన ప్రతిష్ఠాపన వేడుకలు:** శివాలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆలయాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాలు,తోరణాలు, పూల అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయబద్ధంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా, వేద పండితులు శాస్త్రోక్తంగా శివపార్వతుల విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. పవిత్ర జలాలతో స్వామివారికి క్షీరాభిషేకం జరిపిన దృశ్యాలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అనంతరం భక్తి శ్రద్ధలతో మహా హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై, పరమశివుడి కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా ఈ మహత్తర వేడుకలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....తొర్రూర్ లాంటి పట్టణంలో ఇలాంటి పవిత్రమైన శివాలయ పునఃప్రతిష్ఠాపన జరగడం ఎంతో శుభసూచకమని అభివర్ణించారు.ఈ ఆలయం భక్తుల కోరికలను నెరవేర్చే పుణ్యక్షేత్రంగా, ఆశీస్సులు ప్రసాదించే దివ్యస్థలముగా విలసిల్లాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరికీ శాంతి, ఐశ్వర్యం, అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను అని అన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో ధైర్యాన్ని, విశ్వాసాన్ని పెంపొందిస్తాయని, సమాజంలో ఐక్యత, సానుకూలత విస్తరించడానికి దోహదపడతాయని ఆమె నొక్కి చెప్పారు.

**నిస్వార్థ సేవకు దాత పత్తి సమ్మయ్యకు ఘన సన్మానం:** ఈ శివాలయ పునఃప్రతిష్ఠాపన వెనుక ఉన్న మహానుభావుడు, పునఃనిర్మాణ దాత పత్తి సమ్మయ్యను ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.తన సొంత ఖర్చులతో శివాలయాన్ని పునఃనిర్మించి, భక్తులకు గొప్ప సౌకర్యాన్ని కల్పించడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు.జంగం మహేశ్వర శివస్వాముల కమిటీ అధ్యక్షులు టేకు సమ్మయ్య, ఉపాధ్యక్షులు అల్లం వెంకన్న, ప్రధాన కార్యదర్శి పస్తం సాంబ,ఉప కార్యదర్శి నర్కుటి జంప, క్యాషియర్ నర్కుటి అనిల్ మరియు ఇతర శివస్వాములు కలిసి,పత్తి సమ్మయ్య చేసిన నిస్వార్థ సేవను గుర్తించి ఆయనకు గజ పూలమాలతో, శాలువతో, జ్ఞాపికతో ఘనంగా సన్మానం చేశారు.అలాగే దాట్ల బేడ (బుడగ) జంగం శివస్వాములైన కిన్నెర సమ్మయ్య,నర్కుటి అబ్బస్వామి,టేకు సమ్మయ్య, నర్కుటి సాయి కిరణ్ కూడా పత్తి సమ్మయ్యకు శాలువ,పూలమాలతో సత్కారం చేశారు. శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ మరియు వారి టీం కూడా పత్తి సమ్మయ్యను శాలువ, పూలమాలతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పత్తి సమ్మయ్య మాట్లాడుతూ...ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మహోత్సవంలో బేడ (బుడగ) జంగం పెద్దలు,యువ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల నాయకులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,పలువురు భక్తులు,గ్రామస్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ శివాలయం తొర్రూర్ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ



పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ధి కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్ధిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మాను కోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగు తున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది.